# ‘విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి’

కంప్లి, మే 30: విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని ఏసీసీఫోర్ట్ మహిళా విభాగం అధ్యక్షురాలు మౌనికా భరత్ తెలిపారు. బుధవారం కుడితిని పట్టణంలోని వాల్మీకి భవనంలో ఏసీసీ ఫోర్ట్ ఏర్పాటుచేసిన వేణివీరాపురం, సిద్దమ్మనహళ్లి, కుడితిని గ్రామాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ‘వాతావరణ కాలుష్యం, రోడ్ల ప్రమాదాలపై జాగ్రత్తలు, పరిసరాలు పరిశుభ్రం’ విషయాలపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులతో మహిళా అధ్యక్షురాలు మౌనిక భరత్